10వ పాఠం మే 30- జూన్ 5

# పాపము నిమిత్తము పశ్చాత్తాపపడుట మరియు దేవుని యొక్క క్షమాపణ

## సబ్బాతు మధ్యాహ్నము : మే 30

**ఈ వారమునకు చదువ వలసిన వచనములు : యెషయా 64:6; హోషేయ 6; అపొ.కా. 3:18,19; నిర్గమ 34:1-10; రోమా 5:8; మత్తయి 22:1-14.**

**కంఠతవచనం : "మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల, ఆయన నమ్మదగినవాడును, నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులనుగా చేయును" (1యోహాను 1:9).**

ఇశ్రాయేలీయులు వారికి దేవుడు వాగ్దానము చేసిన వాగ్దాన దేశములోనికి ఎప్పుడు ప్రవేశిస్తారా అని ఆశ్చర్యముగా ఎదురుచూస్తున్నారు. ఆ ఎడారి మైదానములో ఒక ఎత్తైన మేఘము క్రింద ఇశ్రాయేలీయులు గుడారములు వేసుకొని బస చేస్తున్నారు. అక్కడకు సమీపముగా ఉన్న పర్వత శిఖరము దట్టమైన నల్లని మేఘములు ఆవరించి యుండగా అనేక దినముల క్రితము మోషే ఆ పర్వతము పైకి ఎక్కి వెళ్ళెను. అటు తరువాత మోషే ఎవరికి కనిపించలేదు. మోషే మరణించాడా? ఆ మేఘములలో ఆహారము దొరకక ఆకలితో చనిపోయాడా? లేక పర్వత శిఖరమున కనిపించుచున్న అగ్నిలో చనిపోయాడా? ఇశ్రాయేలీయులతో పాటు ఐగుప్తును విడిచి వారి వెంట వెళ్ళిన జన సమూహము విచారమును తెలియజేస్తున్నారు. పాలు, మరియు తేనెలు ప్రవహించు దేశమునకు తిరిగి వెళ్ళిపోవాలని వారు సిద్ధముగా ఉన్నారు. కొన్ని దినముల క్రితమే దేవుని ప్రజలు ఆయనకు విధేయులమై జీవిస్తామని వాగ్దానము చేసిరి. అయితే ఇప్పుడు వారు చూడగలిగే నాయకుడు లేక దేవుడు కావాలని కోరుకుంటున్నారు. అందుచేత వారు అహరోను యొక్క గుడారము యొద్దకు వెళ్ళి వారు ఆరాధించుకొనుటకు వీలుగా ఒక విగ్రహమును తయారు చేయమని ఒత్తిడి చేసిరి. వారి కోరిక ప్రకారము సహాయపడకపోతే తన మీద వారికి ఆగ్రహము కలుగుతుందని అహరోను భయపడెను. అందుచేత ఆ జనులు ఏమి కావాలని కోరుకున్నారో దానిని నెరవేర్చుటకు ఒప్పుకొనెను. ఈ విచారకరమైన వృత్తాంతములో చివరికి ఏమి సంభవించినదో నిర్గమ 32-34లో చదువగలము.

మన పాపములను ఒప్పుకొనుట మరియు దేవుని యొక్క క్షమాపణలను గురించి ఈ వృత్తాంతము మనకు బోధించుచున్నది. ప్రతి దినము మనము ఈ వారం పాఠమును చదువుకునేటప్పుడు కంఠత వచనమును ధ్యానించుడి. అవును మనము పాపము చేస్తున్నాము. అయితే మనలను రక్షించుటకు దేవుడు ఒక ప్రణాళికను సిద్ధము చేసెను. యేసుకు వందనములు. సిలువ మీద యేసు యొక్క మరణము ద్వారా దేవుడు మనకు పాప క్షమాపణను

అనుగ్రహించుచున్నాడు. అయితే ముందుగా మన పాపముల విషయమై పశ్చాత్తాపము చెందాలి. వాటిని ఒప్పుకోవాలి. పాపము చేయకుండా మనలను ఆపమని పరిశుద్ధాత్మ యొక్క సహాయమునకు మనము కోరవలెను.

–జూన్ 6, సబ్బాతు దినమున, ఈ వారమునకు ఏర్పాటు చేయబడిన సబ్బాతు బడి పాఠమును అధ్యయనము చేయుటకు సిద్ధపడుడి.

**ఆదివారం** **మే 31**

## ఒక విస్తారమైన పని కలిగిన జీవితము (యెషయా 64:6)

ఒక యౌవనస్తురాలైన తల్లికి విశ్రాంతి దినారంభమునకు ముందు పూర్తి చేయవలసిన గృహ పనులనేకములున్నవి. విశ్రాంతి దినమున పెందలకడనే ఆమె నిద్ర నుండి లేచింది. స్నానాలగది చాలా మురికిగా ఉన్నట్లు గమనించి దానిని శుభ్రపర్చింది. చిన్న కుమారుడు తన పడక మీద మూత్ర విసర్జన చేయుట వలన దుప్పటి మార్చి, మిగిలిన మురికి బట్టలతో కలిపి ఉతికింది. తరువాత ఆమె ఉదయ కాలమునకు అల్పాహారమును సిద్ధము చేసింది. అదే రోజు మధ్యాహ్న భోజనానంతరము తీసుకొనే ఫలహారమును సిద్ధము చేయుట మరచినట్లు గుర్తుకు వచ్చి అరటి పండ్లతో రొట్టెలను కాల్చి పెట్టెను. సబ్బాతు దినమున ఆలయమునకు వెళ్ళుటకు భర్తకు చొక్కా ఇస్త్రీ చేసి పెట్టింది. తరువాత కొన్ని దుస్తులను మడిచి వాటిని భద్రపర్చి, తరువాత ఇంట్లో చెత్త డబ్బాను శుభ్రపర్చింది.

ఈ పనులన్ని పూర్తి చేసిన తరువాత యౌవనస్తురాలైన ఆ తల్లికి "నేను ఏమి చేస్తున్నాను" అనే ఆలోచన వచ్చింది. నేడు విశ్రాంతి దినము. వారములోని ఇతర దినములకన్నా విశ్రాంతి దినము అంటే నాకు ఎంతో ప్రేమ. ఆ రోజు నా హృదయానికి సమీపముగా దేవునిని ఆహ్వానించాలి. అదేకదా యదార్థమైన విశ్రాంతి. అది చేయుటకు బదులు ఈ గృహ సంబంధమైన పనులన్నింటికి నేను హాజరవుతున్నాను అని ఆమె చింతించెను.

కొన్ని నిమిషాలపాటు ఆమె తన ప్రవర్తనను సమర్పించుకొనుటకు కొన్ని సాకులు వెదకుట మొదలు పెట్టెను. ఆమె తన గృహములో చేసిన పనులన్నియు చేయవలసినవే. నిజమే కదా? అయితే ఆమె యేసు యొక్క స్నేహితులలో ఒకరైన మార్తవలె ప్రేమిస్తున్నట్లు గ్రహించెను. "మార్త విస్తారమైన పని పెట్టుకొనుట చేత నా సహోదరి నన్ను విడిచి పెట్టినందున నీకు చింతలేదా? నాకు సహాయము చేయుమని ఆమెతో చెప్పుమనెను" (లూకా 10:40) అయితే యేసు మార్తతో ఇట్లనెను. "అందుకు ప్రభువు మార్తా, మార్తా నీవనేకమైన పనులను గూర్చి విచారము కలిగి తొందరపడుచున్నావు గాని అవసరమైనది ఒక్కటే. మరియ ఉత్తమమైన దానిని ఏర్పరచుకొనెను. అది ఆమె యొద్ద నుండి తీసివేయబడదని ఆమెతో

చెప్పెను" (లూకా 10:41,42) ఒక్క విషయము నిజముగా ప్రాముఖ్యమైనది. "యేసుతో సమయమును గడుపుట ముఖ్యము. కేవలం విశ్రాంతి దినమున మాత్రమే కాదు గాని వారములో అన్ని దినాల్లో యేసుతో గడపాలి. యౌవనస్థురాలైన ఆ తల్లి దేవునిని ఎంతగానో ప్రేమించెను. అయితే ఆయనతో ఆమెకున్న బాంధవ్యము కొనసాగుటకు సబ్బాతు దినమును ఒక వరముగా ఇచ్చెననే విషయాన్ని ఆమె మరచిపోయెను. ఆమె తన వంట గదిలో నిలబడి ఆలకించుచు కన్నీళ్ళు కార్చెను.

విశ్రాంతి దినమున మనము ఏయే పనులు చేయవచ్చునో లేక ఏమి చేయకూడదో అనే విషయము కాదు ఈ వృత్తాంతము. దేవునితో మనకున్న బాంధవ్యమును ఈ లోక సంబంధమైనదేది త్రెంచి వేయకుండా ఉండుటకు సహాయపడుతుందని జ్ఞాపకముంచుకోవాలి. "పాపము మరియు వేర్పై పోవుట వలన కలిగే హృదయ వేదన సమయములో యేసు మనకు సమీపముగా ఉంటాడు" (కీర్తన 53:2). యేసు తెల్లని వస్త్రములను తన చేతులలో పట్టుకొని ఉంటాడు. మన పాపములనిమిత్తము మనము పశ్చాత్తాపము చెందుచున్నట్లు ఆయనకు తెలుసు. మురికి వస్త్రముల వలె ఉన్న మన పాపములను యేసు తీసివేయును. అటు తరువాత పరిశుభ్రమైన తెల్లని వస్త్రములతో మనలను కప్పును. యేసు ఏవిధముగా దేవునికి విధేయుడై యున్నాడో దానికి మాదిరిగా ఈ తెల్లవస్త్రములున్నవి. యేసు యొక్క పరిపూర్ణ జీవితము తెల్లని వస్త్రమువలె మనలను కప్పును.

యెషయా 64:6; జెకర్యా 3:4; యెషయా 61:10 మనకు ఏమి వాగ్దానము చేస్తుంది? ఈ వాగ్దానములను ఎందుకు గట్టిగా పట్టుకొని యుండాలి? యేసు యొక్క జీవితము గూర్చి ఈ వాక్యాలు ఏమి బోధిస్తున్నాయి? ఎందువల్ల అవి ప్రాముఖ్యమైనవి?

### సోమవారం జూన్ 1

## మన హృదయములలో పరిశుద్ధాత్ముని యొక్క పని (హోషేయ 6)

ఒక భర్త తనకు భార్యకు మధ్య ఉన్న సమస్యలను గురించి ఆలోచించుచున్నాడు. అతడు భార్యను ఘోరముగా హింసించుచున్నట్లు తెలుసు. కొన్ని అసభ్యకరమైన మాటలతో బాధించునట్లు గ్రహించి వాటి విషయమై పశ్చాత్తాపపడెను. అయితే వెంటనే అతని తలంపులు ఈవిధముగా ఉండెను "అది ఆమె తప్పు. ఆమె అంత చెడుగా ప్రవర్తించి యుండకూడదు?"

ఇటువంటి ఆలోచనలు మీలో ఎప్పుడైనా కలిగినవా? మన చెడు ప్రవర్తన గూర్చి విచారమును వ్యక్తము చేస్తాము. కాని వెంటనే ఎవరో ఒకరిని ఆ విషయమును గూర్చి నిందిస్తాము. "నేను తప్పు చేసాను. నన్ను క్షమించు" అని చెప్పుట అంత సులభం కాదు. అయితే "నన్ను క్షమించు" అని చెప్పుట చాలా ప్రాముఖ్యము. తెగిపోయిన మన బాంధవ్యములను తిరిగి అతుక్కునే విధముగాను, బలపడే విధముగాను చేయుటకు మనము చేసిన చెడ్డ పనుల విషయములో విచారము పశ్చాత్తాప గుణము సహాయపడుతుంది.

మనకు దేవునికిని మధ్య కూడా ఇటువంటి దిద్దుబాటు చర్య తీసుకొనుట చాలా అవసరము. పాపము చేసినపుడు దానిని దేవునికి ఒప్పుకొనుటకు పరిశుద్ధాత్మ మనకు సహాయపడును. అందుచే మన హృదయాలతో మాట్లాడునపుడు పరిశుద్ధాత్మ నడుపుదల విషయములో మన దృష్టిని పెట్టవలెను. మనము చేసిన చెడు ప్రవర్తనను సమర్ధించుకొనుటకు సాకులు వెదకుటకు ప్రయత్నించకూడదు. "పాపమును ఒప్పుకొనజేయుట" (యోహాను 16:8) పరిశుద్ధాత్మ చేసే పనులలో ఒకటైయున్నది. ఈ విషయములో పరిశుద్ధాత్మ మనుష్యులతో పనిచేయును. పరిశుద్ధాత్మ దేవుని యొద్ద నుండి మనుష్యులకు అనుగ్రహింపబడిన ఆశ్చర్యకరమైన వరమైయున్నాడు. దేవునితో మనకుండవలసిన బాంధవ్యము ఆరోగ్యకరముగా స్వస్థపరచబడుటకు పరిశుద్ధాత్మ సహాయము ఎంతైనా అవసరము. మన పాపముల వలన పరిశుద్ధాత్మ సహాయము మనకు అవసరము.

**హోషేయ 6 చదువుడి. ఈ అధ్యాయములో మనుష్యులు ఏమి చేయవలెనని దేవుడు ఆహ్వానిస్తున్నాడు. దేవుడు తనను గూర్చి ఏమి చెప్పుకొనుచున్నాడు?**

ద్రాక్షావల్లియైన యేసుతో మనము తిరిగి సంబంధమును ఏర్పరచుకొనుటకు పరిశుద్ధాత్మ సహాయపడును (యోహాను 15:4) చెడు ప్రవర్తన వలన మనము కొన్నిసార్లు విచారకరమైన పరిస్థితులను ఎదుర్కొనినపుడు పశ్చాత్తాపపడుదుము. పాపము చేసి దేవునిని గాయపరచినందుకు విచారమును వ్యక్తపరచుట లేదు. మనకు కలిగిన వేదనను బట్టి విచారిస్తున్నట్లయింది. నిజమైన పశ్చాత్తాపము మన హృదయములలో కలుగజేయువాడు పరిశుద్ధాత్మొక్కడే. దేవుని యెడల సరియైన రీతిలో వందనములు తెలియపర్చుటలేదని పరిశుద్ధాత్మ మనకు తెలియపర్చును. రక్షకుని గాయపర్చినపుడు పరిశుద్ధాత్మ యేసు చెంతకు తిరిగి మనలను చేర్చును. పాపము చేసే ప్రతిసారి యేసును మేకులతో కొట్టుచు, గాయపర్చి వేదన కలుగజేసినందున పశ్చాత్తాపము కలిగేలా పరిశుద్ధాత్మ నడిపించును. తిరిగి ఆ పాపము చేయకుండా తిరస్కరించెదము – ఎలెన్ జి వైట్, యుగయుగాల ఆకాంక్ష పుట 300.

మన హృదయములో పాపము గూడుకట్టుకున్నపుడు దేవునితో బాంధవ్యము ఎదగదు. పరిశుద్ధాత్మ సహాయముతో ఆ పాపము విడిచి పెట్టాలి (ఎఫెసి 4:30).

పాపము విడిచి కొంత సమయము ప్రార్ధనలో గడుపుము. ఈ వారము దేవుడు ఏమి చెప్పెనో తెలుసుకొనుము. బైబిలు ద్వారా దేవుడు నీతో మాట్లాడును.

## మంగళవారం జూన్ 2

## పాపమునిమిత్తమై యదార్థమైన పశ్చాతాప్తము (అపొ.కా.3:18,19)

మీరు ఏమి చేయాలనుకుంటే దానిని చేయుడి అనే ఒక సలహా చాలా విస్తృతముగా నేడు మనకు వినబడుచున్నది. అయితే దేవుని యొక్క సలహా వేరుగా ఉన్నది. దేవునిని

సేవించమని ఆయన మనలను ఆహ్వానించుచున్నాడు. మన హృదయములను గర్వము లేకుండా ఖాళ చేసుకోమని దేవుడు మనలను అడుగుచున్నాడు. (మత్తయి 5:5) పాపమును తిరస్కరించమని దేవుడు సూచించుచున్నాడు. అదే విషయాన్ని యేసు మరియు బాప్తిస్మమిచ్చు యోహాను చెప్పారు. యోహాను ఈ విధముగా చెప్పుచున్నాడు. "పరలోక రాజ్యము సమీపించియున్నది. మారుమనస్సు పొందుడి" (మత్తయి 3:2) యేసు ఏమి చెప్పెను?

"కాలము సంపూర్ణమైనది. దేవుని రాజ్యము సమీపించియున్నది. మారుమనస్సు పొంది సువార్త నమ్ముడని చెప్పుచు దేవుని సువార్త ప్రకటించుచు గలిలయకు వచ్చెను" (మార్కు 1:15) లూకా 24:46,47 మరియు మార్కు 1:14 కూడా చదువుడి. పరలోక రాజ్యము సమీపించియున్నది. పరలోక రాజ్యము సమీపముగానే యున్నది. అందుచేత పాపమును తిరస్కరించమని యేసు మరియు యోహాను ప్రజలకు బోధించెను. నేడు ఈ వర్తమానము మనకు కూడా ప్రాముఖ్యమైనదేనా?

**ఆధ్యాత్మిక పెరుగుదలకు పాపమును తిరస్కరించుట ఎందువలన అంత ప్రాముఖ్యము? అపొ.కా. 3:18,19 చదువుడి. ఒక సమయము రాబోవుచున్నది. అప్పుడు సమస్తము నూతనపర్చబడును. సమస్తము నూతన పర్చబడే సమయమేమిటి?**

పాపమును తిరస్కరించే విధముగా మన యెడల దేవుని యొక్క ప్రేమ తోడ్పడును (రోమా 2:4) పాపమును ద్వేషించే విషయములో రెండు భాగములున్నవి.

1. మన పాపముల విషయమై చాలా లోతుగా మన విచారమును తెలియజేస్తాము. 2. మన జీవితములలో నుండి పాపమును సమూలముగా తొలగించుటకు తీర్మానము తీసుకుంటాము. బైబిలులో పాపమును గూర్చి పశ్చాత్తాపము పొందినయెడల అది ఎల్లప్పుడు క్షమాపణలో సంబంధము కలిగియుంటుంది. (1యోహాను 1:9; ప్రకటన 3:19) యేసు తిరిగి ఈ లోకమునకు రాకముందు మన పాపములను ఒప్పుకొనుటకు తిరిగి దేవుని చెంతకు చేరుటకు అవకాశమును అనుగ్రహించును (2పేతురు 3:9).

యేసు శ్రమలను భరించెను. మన కొరకు మరణించెను మరియు ఆయన తిరిగి లేచెను. పాపమును తిరస్కరించినపుడు మన జీవితాలలో దేవుడు అద్భుత కార్యమును చేయగలడు. "నేడు మనము ఏ స్థితిలో ఉన్నామో ఆ స్థితిలో బాగుగానే ఉన్నట్లు పరిగణింపబడుచున్నాము. ఇది ప్రజలందరు నమ్మే విషయము. అయితే దేవుడు మాత్రము మనలను పాపము విడిచి విశ్వాసముతో ఆయన చెంతకు చేరమని అడుగుచున్నాడు (అపొ.కా. 20:21) "మన జీవితాలను మార్చుకొనినపుడు దేవుని ప్రేమను ఇతరులతో పంచుకొనగలము" (యోహాను 15:2,8; మత్తయి 3:8)

"పాపము విషయమై పశ్చాత్తాపపడినపుడు యేసునందు నీవు ఒక మనిషిగా మార్పు చెందుదువు. యేసు యొక్క పరిపూర్ణమైన విధేయత జీవితము నీ పాపమును కప్పివేయాలని

కోరుచున్నావా? అయితే ముందుగా నీ పాపము ఒప్పుకొని పాపమును విసర్జించవలెను. యేసు యొక్క సంపూర్ణ విధేయత జీవితమును మార్చును. నీ ప్రవర్తనను అదుపులో ఉంచును" –ఎలెన్ జి వైట్, యుగయుగాల ఆకాంక్ష, పుటలు 555,556.

మన పాపాలను ఒప్పుకొని విడిచి పెట్టినపుడు దేవుడు తన జీవముతో నింపును. దేవునితో నీ బాంధవ్యము బలముగా ఎదగాలని కోరుచున్నావా? అదే నీ కోరికైనచో మూడు విషయాలు నెరవేర్చాలి. 1. సంపూర్ణ జీవితమును దేవునికి సమర్పించుకో. 2.పాప పశ్చాత్తాము చెంది పూర్తిగా తిరస్కరించు. 3. నీ జీవితములో దేవుడు పాపమును తీసివేయుటకు అనుమతించు. పై మూడింటిలో ఏ భాగము నీకు బహు కఠినము అని అనిపిస్తున్నది?

## బుధవారం జూన్ 3

## మనందరికి దేవుని యొక్క ప్రేమ మరియు ఆయన పాపక్షమాపణ అవసరమై యున్నది (రోమా 5:8)

నీవు చేసిన పాపములను బట్టి దోష భావము వలన నీ హృదయములో భారముతో కృంగిపోవుచున్నావా? సిలువ యొక్క పాదము చెంతకు నిన్ను నడిపించుటకు పరిశుద్ధాత్మను అనుమతించు. అక్కడ దేవునికి పాపక్షమాపణ కొరకు ప్రార్థించు. ఒక్క విషయమును గుర్తు పెట్టుకో. "యెహోవా దయాదాక్షిణ్య పూర్ణుడు. దీర్ఘశాంతుడు కృపా సమృద్ధి గలవాడు" (కీర్తన 103:8) ఈ మాటలను దేవుడే స్వయముగా ఆయనకు వ్యతిరేకముగా తాను ఎన్నిక చేసుకొనిన ప్రజలు పాపము చేసినప్పుడు నిర్గమ 34:6లో పలికెను.

**నిర్గమ 34:1-10 చదువుడి. ఈ వాక్యములలో ఏ ప్రాముఖ్యమైన సత్యమును గూర్చి నీవు చదువుచున్నావు?**

ప్రభువైన దేవుడు ప్రేమతోను మరియు క్షమించే గుణముతోను నింపబడియున్నపుడు ఆయన దయామయుడు మరియు సహనముగలవాడు. యేసు సిలువ మీద మరణించుటకు ఇవే కారణములు. దేవునితో తెగిపోయిన మన బాంధవ్యమును తిరిగి జత చేయుటకు యేసు మరణించెను.

అయితే ముందుగా మన పాపములను ఒప్పుకొనుటకు సంసిద్ధులమై యుండాలి అటు తరువాత యేసు మనలనుండి ఆ పాపమును తొలగించును. మనము ఈ క్రింది విధముగా ప్రార్థించాలని దేవుడు ఎదురుచూస్తున్నాడు. "దేవా పాపినైన నన్ను కరుణించుము" (లూకా 18:13) మనము దేవునికి ప్రార్థించకముందునుండి యేసు మనలో మార్పు వచ్చే విధముగా పనిచేయుటయేగాక, మన కొరకే ఆయన పనిచేయుట ప్రారంభించెను. మన హృదయములలో మోయుచున్న పాప భారము యేసుకు మరుగైనది కాదు. కల్వరి యొద్ద దానిని యేసు తొలగించెను. ఆయన మన హృదయ ద్వారము నొద్ద నిలువబడి తట్టుచున్నాడు. (ప్రకటన 3:20) దేవుని నుండి ఎందుకు దూరముగా వెళ్ళుచున్నావు? యేసు యొద్దకు పరుగెత్తుము. పరిపూర్ణమైన విధేయత జీవితము కలిగి యేసును నీవు స్వీకరించి, భయంకరమైన నీ పాప భారమును ఆయనపై మోపుము (జెకర్యా 3:4).

ఈ క్రింద వ్రాయబడిన వాక్యములను తీరికగా చదువుము. నీ యెడల దేవునికున్న ప్రేమను గూర్చి ఈ వాక్యములు ఏమి చెప్పుచున్నవో నీ సొంత మాటలలో వ్రాయుము.

పాపమును నీ యజమానిగా ఎంచి దానిని సేవించుచున్న యెడల అది నీకు మరణమును అనుగ్రహించును. కాని నీవు ప్రభువైన యేసుక్రీస్తుకు చెందిన వాడవైతే దేవుడు నీకు వరమును అనుగ్రహించును. దేవునితో నిన్ను శాశ్వత కాలము జీవింపచేసేదే ఆ వరమై యున్నది (రోమా 6:23).

**దేవుని యొక్క వరము మనుష్యులను సక్రమమైన మార్గములో నడుపును. దాని ఫలితముగా (దేవుడు దయామయుడు గనుక) వారు దేవునితో శాశ్వత కాలము జీవించెదరు. యేసు మన కొరకు చేసిన బలియాగమును బట్టి అది సాధ్యము (రోమా 5:21; మరియు 20వ వచనము చదువుడి).**

"అయితే దేవుడు మన యెడల తనకున్న ప్రేమను చూపించెను. మనము ఇంకను పాపులముగా ఉన్నపుడే క్రీస్తు మన కొరకు మరణించెను" (రోమా 5:8)

## గురువారం జూన్ 4

### ఎక్కువ వెల కలిగిన వస్త్రములు (మత్తయి 22:1-14)

కొందరు చాలా ధనవంతులని చూపించుట కొరకు తరచుగా చాలా విలువైన ఆకర్షణీయమైన వస్త్రాలను ధరిస్తారు. అయితే పరలోకములో మాత్రము ఒక్క గుర్తింపు ఉంటుంది. మనమెవరము? ఎవరితో సంబంధము కలిగి యున్నాము? యేసు యొక్క పరిపూర్ణమైన విధేయత జీవితముతో సంబంధము కలిగి యున్నామా లేదా? ఈ విషయమే ప్రధానమైనది (మత్తయి 6:19-21)

**మత్తయి 22:1-14లో ఉన్న దృశ్య కథనమును చదువుడి. ఈ దృకృథనములో ఏవిషయమును గూర్చి ఈ వర్తమానములో చదువుచున్నావు?**

.............................................................................................

ఈ మనుష్యుని యేసు "స్నేహితుడు" అని పేరు పెట్టడాన్ని మీకు కనిపిస్తున్నదా? అవును యేసుకు మరియు ఆ మనుష్యునికి మధ్య ఒక బాంధవ్యము ఉన్నది. వివాహమునకు ధరించవలసిన వస్త్రములను గూర్చి ఆ మనుష్యునికి తెలుసు. అయితే అతడు తెలిసినా కూడా ఆ ప్రత్యేకమైనటువంటి వివాహ వస్త్రములను ధరించుటకు ఇష్టపడలేదు. యేసు యొక్క పరిపూర్ణమైన విధేయత జీవితమును యేసు మనకు ఒక వరముగా అనుగ్రహించెను. పరిశుభ్రమైనవి మరియు ప్రకాశవంతమైన వస్త్రములను తన ప్రజలు ధరించుటకు యేసు అనుగ్రహించుచున్నాడు. ఈ ప్రత్యేకమైన పట్టు వంటి నారబట్టలు, దేవుని యొక్క పరిశుద్ధ ప్రజలు చేసిన మంచి కార్యములను సూచించుచున్నవి. (ప్రకటన 19:8) ఈ ప్రత్యేకమైన వస్త్రములపై ఎటువంటి మచ్చగాని లేక ముడతగాని లేక ముడత గాని లేక ఇతరమైన మరే

విధమైన లోపము గాని దోషములుగాని లేవు" (ఎఫెసి 5:27).

"విశ్వాసముతో యేసును ఎందరైతే వారి స్వకీయ రక్షకునిగా అంగీకరిస్తారో వారందరికి వివాహ వస్త్రములను ఆయన అనుగ్రహిస్తాడు" –ఎలెన్ జి వైట్, క్రీస్తు యొక్క ఉపమాన పాఠములు పుట 310.

ఆదామవ్వలు పాపము చేయకపూర్వము సున్నితమైన వెలుగుతో కూడిన తెల్లని వస్త్రములను ధరించిరి. పాపము చేసిన తరువాత ఆ వస్త్రములను వారు కోల్పోయిరి (ఆది 3:7) అందుచేత వారు ధరించుటకు దేవుడు ఒక వస్త్రమును తయారు చేసెను. వారికి వస్త్రములను సిద్దపరచుటకు జంతువు మరణించవలసి వచ్చెను. అదే రీతిగా యేసు విధేయత జీవితమును వస్త్రము వలె మనము ధరించుటకు యేసు మరణించవలసి వచ్చెను. ఆదామవ్వల స్థానములో అంజూరపు ఆకులను కలిపి కుట్టి వస్త్రములుగా ధరించిరి. ఏదెనులో కోల్పోయిన లోటును వేరే దుస్తులతో పూడ్చలేము. ఆకులతో చేసిన వస్త్రములను ధరించలేము. గొఱ్ఱెపిల్ల యొక్క విందు సమయములో ఆయన దూతలతో కలిసి కూర్చొనలేము. యేసు మన కొరకు తయారు చేసిన వస్త్రాలను ధరించినపుడు మాత్రము దేవుడు వివాహమునకు అనుమతించును. యేసు మాత్రమే ఆ వస్త్రమును ధరింపజేయును. మనము పశ్చాత్తాపపడి ఆయనను నమ్మితే దేవుని యెదుట నిలబడగలము –ఎలెన్ జి వైట్, ఉపమాన పాఠములు, పుట 34.

**యేసు యొక్క జీవితమును మనము ధరించాలి. అనుదినము ఆ వస్త్రాలు ధరించాలి. ఎందువలన అలా ధరించాలి? ఈ పద చిత్రము యొక్క అర్ధమేమిటి? దానిని ఏ విధముగా నెరవేర్చగలము.**

**శుక్రవారం** **జూన్ 5**

## అదనపు అధ్యయనము

మన ఆధ్యాత్మిక ఎదుగుదలను గూర్చి వివరించుటకు బైబిలులో తరచుగా వ్యవసాయమును ఒక పదచిత్రముగా ఉపయోగించి చెప్పుట తరచుగా జరుగుచున్న విషయము. (హోషేయ 10:12) వ్యవసాయమునకు సంబంధించిన పద చిత్రముగా చూపించుట జరిగింది. ఈ వారము మనము ఏమి నేర్చుకున్నామో అనే విషయాన్ని పద చిత్రము మనకు వివరించుచున్నది.

"మంచి విత్తనములను విత్తే వ్యవసాయదారుని పోలి యుండుడి. సరియైనవి మరియు ఆయా కాలమునకు సరిపడే మొక్కలను నాటుడి. అప్పుడు మీ పంట వ్యవసాయదారుడు కోత సమయము వచ్చినపుడు పంటను సేకరించును. విశ్వాసముతో కూడిన ప్రేమ పంటను కోయుదురు. కఠినముగా ఉన్న నేలను దున్ని దానిని సిద్దము చేయుడి. అంతట ప్రభువు దానిని ఆశీర్వదించును. అటు తరువాత మీరు మీ ప్రభువువైపునకు తిరగవలసిన సమయము

వచ్చును గనుక ఎదురు చూడుడి. అప్పుడు ప్రభువు మేలైన విషయములతో నిన్ను ఆశీర్వదించును. వర్షము వలె ఆ దీవెనలు భూమి మీద పడును".

ఒక వ్యవసాయదారుడు నేలను దున్ని సిద్ధము చేసి మొక్కలను నాటును. తరువాత పంటను కోయును. అదే రీతిగా మన హృదయములో ఉన్న మలినములను తీసివేసుకొని, పరిశుద్ధాత్మ కుమ్మరింపు వర్షమునకు సమానము. మన హృదయములు సిద్ధముగా ఉండునట్లు దేవుడు మనకు సహాయము చేయును. అయితే దేవునితో మనకున్న బాంధవ్యము ఒక భాగస్వామ్యము వంటిది. (ఫిలిప్పీ 2:12,13 చదువుడి) అందుచేత మనము దేవుని యొద్దకు రావలసి యుండెను. ఆయనను మనము గట్టిగా పట్టుకొని యుండాలి. అటు తరువాత ఆయన చేయవలసినవన్నియు ఆయన మన యెడల చేయును.

దేవునిని గట్టిగా పట్టుకొనుట అనగా నేమిటి? బైబిలు ఆ విషయాన్ని ఈ విధముగా వివరించుచున్నది. "బయల్పెయోరు విషయములో యెహోవా చేసిన దానిని మీరు కన్నులార చూచితిరి గదా. బయల్పెయోరు వెంట వెళ్ళిన ప్రతి మనుష్యుని నీ దేవుడైన యెహోవా నీ మధ్యను ఉండకుండా నాశనము చేసెను. మీ దేవుడైన యెహోవాను హత్తుకొనిన మీరందరును నేటి వరకు సజీవులైయున్నారు (ద్వితియో 4:3,4).

## చర్చించుకొనుటకు ప్రశ్నలు

1. మనము చెడు కార్యములు చేయుటకు అంగీకరించవద్దు. సాతానునుండి మనము క్షేమముగా ఉండునట్లు చూచుకొనవలెను (మత్తయి 6:13) ఈ విధముగా ప్రార్థించమని యేసు తన శిష్యులకు (వెంబడించిన వారికి) బోధించెను. అయితే మనము ఆవిధముగా ప్రార్థించుచున్నామా? పాపము నుండి, సాతాను నుండి సంరక్షించమని ఎంత తరచుగా మీరు ప్రార్థించుచున్నారు?
2. యేసు యొక్క విధేయత జీవితమును మనము ఏవిధముగా వస్త్రములవలె ధరించుకొనగలము? ఒక నూతన క్రైస్తవునికి, క్రైస్తవులు కాని జనులకు ఈ భావమును ఏవిధముగా వివరించగలము?
3. యేసు జీవితమును ఏవిధముగా ధరించగలము. దేవుడు నిన్ను రక్షించుచున్నాడు అనే భావమును నీవు గ్రహించుటకు ఈ భావము నీకెట్లు సహాయపడును? ఈ పద చిత్రము యేసు పరలోకములో చేయుచున్న పరిచర్యను అర్థము చేసుకొనుటకు ఎట్లు సహాయపడును? ఈ బైబిలు సత్యములో ఉన్న మాధుర్యమును నీవెంత బాగుగా అర్థము చేసుకొనగలిగితివి?

❋✶❋